E69 NEWS
# తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA   సంపుటి : 01   సంచిక : 124 శనివారం, ఏప్రిల్ 11, 2026   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 08   వెల :05/-

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల
# బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,ఏప్రిల్ 10 :** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మిగతా2లో...




## రాజ్యసభ సభ్యుడిగా
# నితీశ్ ప్రమాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ మిగతా2లో...

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న
# భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం



**విశాఖపట్నం,ఏప్రిల్ 10 :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా మిగతా2లో...



# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా: మండిపడ్డ మంత్రి సీతక్క

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్ 10 :** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా2లో...

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై
# కాంగ్రెస్ ఫోకస్


- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్‌నూ రేవంత్ నివేదిక సమర్పణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో మిగతా2లో...

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

- ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్ల లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని మిగతా2లో...

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా
# ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో..?
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా..?
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. మిగతా2లో...

# కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

- వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్

2లో

## రాష్ట్రపతి, ప్రధానులతో
# గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను మిగతా2లో...



## అన్నా.. నన్ను దేవుడే
# పంపిండు...

### మీతో కలిసి పని చేయమని చెప్పిండు



- ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్

**గజ్వేల్,ఏప్రిల్ 10 :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన

మిగతా2లో...




# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

- మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు
- వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా

మిగతా2లో...

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్ పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది. భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది. భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ, పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్పే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

(మొదటి పేజీ తరువాయి)

అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

(మొదటి పేజీ తరువాయి)

జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్‌ఎల్‌ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్య కార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

## కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

- వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

## ఎంపి కడియం కావ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసబుల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు



**వరంగల్, ఏప్రిల్ 10 (తెలుగు గళం న్యూస్):**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య జన్మదినాన్ని పురస్కరించుకొని డిసబుల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుభాకాంక్షల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎంపీ మేడమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడుతూ, ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్ పాషా, సభ్యులు వీరన్న, సతీష్, కుమార్, రమ్య తదితరులు పాల్గొన్నారు..

## కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ దరఖాస్తులు ఆహ్వానం

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 10**
కేబుల్ న్యూస్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందేందుకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి. హెచ్. ప్రియాంక సూచించారు. హైదరాబాద్ కేంద్రంగా స్టూడియోలు ఏర్పాటు చేసి, స్థానికంగా మరియు జిల్లాల్లో ప్రసారాలు అందిస్తున్న ఛానళ్లు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు పొందేందుకు ఈ నెల 17వ తేదీ లోపు మాసబ్ ట్యాంక్‌లోని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన ఛానళ్లు ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. దరఖాస్తులో ఛానల్ పేరు, స్టూడియో చిరునామా వివరాలతో పాటు ఎమ్ఐబీ సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎంఎస్ఓలతో చేసుకున్న ఛానల్ ప్లేస్‌మెంట్ ఒప్పందాల ప్రతులను జత చేయాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఛానళ్లకు రాష్ట్ర స్థాయిలో 3 నుండి 12 వరకు అక్రిడిటేషన్ కార్డులు, జిల్లా స్థాయిలో ఒక యూనిట్‌కు రెండు కార్డులు జారీ చేయబడతాయని కమిషనర్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి "దళిత రత్న" అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు ఘన సన్మానం

**సత్తుపల్లి, ఆర్ సి, ఏప్రియల్ 10 (తెలుగుగళం) న్యూస్:**
రాష్ట్రస్థాయి "దళిత రత్న" అవార్డు గ్రహీత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ అభివృద్ధి మరియు దళితుల పురోగతికి అందిస్తున్న సేవలను కొనియాడుతూ ప్రశంసల వర్షం కురిపించారు.



రుక్మారావు నిరంతరం సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని వారు పేర్కొన్నారు. ఆయన సాధించిన "దళిత రత్న" అవార్డు ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు తిమ్మిడి నాగరాజు, యంద్రతి తిరుపతమ్మ, కొండ ఉపేంద్రమ్మ పాల్గొని, రుక్మారావు గారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ హామీల అమలులో విఫలం--బీజేపీ తీవ్ర విమర్శలు

**అంబేద్కర్ జయంతి సందర్భంగా వారంపాటు కార్యక్రమాలు నిర్వహణ**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు




పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రకటించిన "ఆరు గ్యారంటీలు", "420 హామీలు"లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అలాగే సింగరేణి కార్మికుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కార్మికులకు తగిన భద్రతా చర్యలు లేకపోవడం, ఉద్యోగ భద్రతపై అనిశ్చితి నెలకొనడం, పెండింగ్ డిమాండ్లు పరిష్కారం కాకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పక్కనబెట్టి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, రాబోయే అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వారంపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా అంబేద్కర్ సేవలను గౌరవిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలు అమలుకాకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నదని, ప్రభుత్వం వెంటనే తన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను బయటపెడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునెందర్, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు గీత సంపత్, గణపురం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు, నాయకులు మీనం తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లో మధ్య దళారులకు అనుమతి ఇవ్వొద్దు-సిపిఎం డిమాండ్

**- ఫంగస్ పేరుతో మొక్కజొన్నలను రిజెక్ట్ చేయొద్దు**

**- ఇప్పగూడెంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి**





**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 10**
స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలులో మధ్య దళారులను అనుమతించవద్దని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. మూడు రోజుల క్రితం సీపీఎం బృందం మార్కెట్‌ను సందర్శించి అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం కొనుగోళ్లలో కొంత వేగం పెరిగినప్పటికీ, ఫంగస్ పేరుతో రైతుల మొక్కజొన్నను పెద్దఎత్తున రిజెక్ట్ చేస్తున్నారని విమర్శించారు. దీంతో అనధికార మధ్య దళారులు మార్కెట్‌లోకి ప్రవేశించి తక్కువ ధరలకు పంటను కొనుగోలు చేస్తున్నారని, ఈ విషయాన్ని రైతులతో మాట్లాడి తెలుసుకున్నామని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు, మార్కెట్ చైర్మన్, మార్క్‌ఫెడ్ ఇన్‌చార్జ్ కలిసి ప్రతి రైతు పంటను సమగ్రంగా పరిశీలించి కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని, ఫంగస్ పేరుతో కొర్రీలు పెట్టకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మండలంలోని ఇప్పగూడెం గ్రామం పెద్ద రెవిన్యూ గ్రామమై, అక్కడ ఎక్కువగా మొక్కజొన్న సాగు జరుగుతుందని తెలిపారు. అక్కడి నుంచి మార్కెట్‌కు తరలించడం రైతులకు భారంగా మారుతోందని, అందుకే ఇప్పగూడెంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తయ్యే వరకు సీపీఎం నాయకులు మార్కెట్‌ను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి మరియు కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు తోడంగల ఐలయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమార్, నాయకులు దాసరి కొమురయ్య, మునిగెల సోమేశ్వర్, అన్నెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత కిసాన్ సభ ౯౦ ఏళ్ల ప్రయాణం

ఏప్రిల్ 11, 2026. భారతీయ రైతాంగ చరిత్రలో ఇదొక సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు. దేశంలోని రైతులను ఒకే తాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న 'అఖిల భారత కిసాన్ సభ' () నేటితో 90 వసంతాలను పూర్తి చేసుకుంటోంది. 1936లో లక్నో వీధుల్లో చిన్న మొలకగా ప్రారంభమైన ఈ సంస్థ, నేడు కోట్లాది మంది రైతుల గొంతుకగా మారి మహా వృక్షంలా విస్తరించింది. ఈ సందర్భంగా కిసాన్ సభ పుట్టుకకు దారితీసిన పరిస్థితులు, దాని వీరోచిత పోరాటాలు, సామాజిక మార్పులో అది పోషించిన పాత్రను ఒకసారి గుర్తు చేసుకుందాం.

కిసాన్ సభ కేవలం ఒక సంఘం కాదు. అది శతాబ్దాల అణచివేతకు వ్యతిరేకంగా వచ్చిన ఒక విస్ఫోటనం. 1757 ప్లాసీ యుద్ధం తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో పాగా వేయడంతోనే మన వ్యవసాయ రంగం పతనం ప్రారంభమైంది. బ్రిటిష్ వారు మన వస్త్ర పరిశ్రమను క్రూరంగా దెబ్బతీశారు. భారతీయ ఉత్పత్తులపై భారీ పన్నులు విధించి, ఇంగ్లాండ్ నుండి వచ్చే యంత్ర తయారీ వస్తువులకు ద్వారాలు తెరిచారు. ఫలితంగా కోట్లాది మంది చేతివృత్తుల వారు నిరుద్యోగులై తిరిగి వ్యవసాయంపైనే ఆధారపడాల్సి వచ్చింది. మొఘల్ కాలంలో పంటలో మూడో వంతు మాత్రమే శిస్తు ఉండేది. కానీ బ్రిటిష్ వారు జమీందారీ వ్యవస్థను తెచ్చి దానిని రెట్టింపు చేశారు. 1895లో 61 శాతంగా ఉన్న శిస్తు, 1921 నాటికి 73 శాతానికి చేరింది. 1770లో బెంగాల్‌లో వచ్చిన కరువులో దాదాపు కోటి మంది చనిపోయారు. జనాల్ని ఆదుకోవాల్సిన బ్రిటిష్ ప్రభుత్వం శిస్తు వసూలును ఆపకపోగా, మరింత కఠినంగా వ్యవహరించింది. ఈ దుర్భర పరిస్థితులే రైతాంగంలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆవేశాన్ని పెంచాయి.

రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించడానికి ఒక వేదిక కావాలని వామపక్ష నాయకులు, సోషలిస్టులు నిర్ణయించారు. 1936 జనవరిలో మీరట్‌లో జరిగిన సమావేశం దీనికి బీజం వేసింది. చివరగా ఏప్రిల్ 11, 1936న లక్నోలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించింది. మొదటి అధ్యక్షుడు స్వామి సహజానంద సరస్వతి (బీహార్ రైతు నాయకుడు), ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.జి. రంగ (ఆంధ్రప్రదేశ్ నుండి). ఈ సదస్సులో నెహ్రూ వంటి నాయకులు హాజరయ్యారు. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా, భూస్వామ్య వ్యవస్థను రద్దు చేయడమే తమ అంతిమ లక్ష్యమని కిసాన్ సభ ప్రకటించింది.

కిసాన్ సభ చరిత్ర అంతా త్యాగాలమయం. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ఈ సంస్థ నేతృత్వంలో జరిగిన కొన్ని కీలక పోరాటాలు ఇక్కడ ఉన్నాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం (1946-1951) ఇది ప్రపంచ రైతాంగ ఉద్యమాల్లోనే ఒక అద్భుతం. నిజాం నవాబు, అతని సాయుధ బలగాలైన రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు వీరోచితంగా పోరాడారు. దాదాపు 3000 గ్రామాల్లో రైతుల రాజ్యం (గ్రామ స్వరాజ్యం) ఏర్పడింది. 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచారు. ఈ పోరాటంలో 4,000 మందికి పైగా అమరులయ్యారు. ఇది భారతదేశంలో భూసంస్కరణలకు ప్రధాన ప్రేరణగా నిలిచింది. తెభాగా ఉద్యమం (బెంగాల్) "పంటలో మూడింట రెండు వంతులు కౌలుదారుడికే దక్కాలి" అనే డిమాండ్‌తో బెంగాల్‌లో ఈ ఉద్యమం సాగింది. జమీందార్ల గడీలను కదిలించిన ఈ పోరాటం, కిసాన్ సభ యొక్క వర్గ స్పృహను చాటిచెప్పింది. పున్నప్ర-వయలార్, కయ్యూర్ కేరళలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో వందలాది మంది కిసాన్ సభ కార్యకర్తలు బ్రిటిష్, సంస్థానాల తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి ప్రాణాలు అర్పించారు.

కిసాన్ సభ కేవలం ఆర్థిక సమస్యల మీదనే కాకుండా, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా కూడా పోరాడింది. అంటరానితనం, కుల ఆధిపత్యాన్ని కిసాన్ సభ తీవ్రంగా వ్యతిరేకించింది. మొదటి నుంచీ మహిళలను సంఘటితం చేయడంలో కిసాన్ సభ ముందుంది. కమలాదేవి చటోపాధ్యాయ, గోదావరి పారులేకర్ వంటి మహనీయులు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు. కేరళలో గ్రంథాలయ ఉద్యమం ద్వారా, త్రిపురలో విద్యా వ్యాప్తి ద్వారా రైతులను చైతన్యవంతం చేసింది.

1991 తర్వాత ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు వ్యవసాయ రంగాన్ని మళ్ళీ సంక్షోభంలోకి నెట్టాయి. రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ఈ దశలో కిసాన్ సభ తన పోరాట పంథాను మార్చుకుంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పెట్టుబడి ఖర్చుపై 50% లాభం కలిపి కనీస మద్దతు ధర (సి2జి50%) ఇవ్వాలని కిసాన్ సభ ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. 2014 భూసేకరణ చట్టానికి వ్యతిరేక పోరాటం నుండి, ఇటీవల ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రక రైతు ఉద్యమం వరకు ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించింది. దేశవ్యాప్తంగా ఉన్న 500 పైగా రైతు సంఘాలను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఏకం చేయడంలో కిసాన్ సభ చురుగ్గా వ్యవహరిస్తోంది.

90 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ కిసాన్ సభ ప్రయాణం నేటికీ పదును తగ్గకుండా సాగుతోంది. నాడు బ్రిటిష్ వారితో, నేడు కార్పొరేట్ శక్తులతో పోరాడుతూ 'అన్నదాత' ఆత్మగౌరవాన్ని కాపాడుతోంది. "రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది" అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపించిన ఏకైక సంస్థ అఖిల భారత కిసాన్ సభ. 1936 నుండి 2026 వరకు ఈ సంస్థ సాధించిన విజయాలు అద్భుతం. రాబోయే కాలంలో కూడా పీడిత రైతాంగం వైపు నిలబడి, సామాజిక న్యాయం కోసం పోరాడటమే ఈ 90 ఏళ్ల వేడుకల అసలైన సందేశం.



**చైతన్యం, పోరాటం, త్యాగాల సుదీర్ఘ చరిత్ర**

**మూడ్ శోభన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, 9949725951**

# మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసు నిందితుడు అరెస్ట్

**రూ.48,820 నగదు, బంగారం-వెండి ఆభరణాలు, బైక్ స్వాధీనం**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మొగుళ్ళపల్లి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా సి.ఐ మల్లేష్ యాదవ్ పర్యవేక్షణలో, ఎస్.ఐ ముప్పు సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించిన వాహన తనిఖీలలో ఈ విజయవంతమైన ఆపరేషన్ చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, ఏప్రిల్ 9, 2026 ఉదయం సుమారు 9:30 గంటలకు మొగుళ్లపల్లి పెద్ద వాగు బ్రిడ్జ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న మిర్యాల భాస్కర్ (30), వడ్డెర కూలీ, పలివేల్పుల భీమారం నివాసిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు మార్చి 29, 2026న మొగుళ్లపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామంలో గ్యాస్ స్టవ్ రిపేర్ పేరుతో ఇంటిలోకి ప్రవేశించి రూ.15,000 నగదు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇంకా విచారణలో వరంగల్, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల్లో ఇదే తరహాలో పలుమార్లు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించాడు. నిందితుడి



వద్ద నుండి మొత్తం రూ.48,820 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రూ.15,000 ఇప్పలపల్లి గ్రామ దొంగతనానికి సంబంధించినదిగా గుర్తించగా, మిగిలిన నగదు ఇతర ప్రాంతాల్లో చేసిన దొంగతనాలకు చెందినదిగా పోలీసులు తెలిపారు. అదనంగా ఒక బైక్, బంగారం మరియు వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన నగదు, ఆభరణాలను సీజ్ చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించడంలో పాల్గొన్న పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు. అపరిచిత వ్యక్తులను ఇంటిలోకి అనుమతించే ముందు వారి వివరాలు తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# ధీరవనిత విమల రణదివె 111వ జయంతి వేడుకలు

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఏప్రిల్ 10**

సామ్రాజ్యవాదాలకు ఎదురు నిలిచిన ధీరవనిత, కులరహిత సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన యోధురాలు కామ్రేడ్ విమల రణదివె 111వ జయంతి కార్యక్రమం శుక్రవారం సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అధ్యక్షత వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6న బీటీఆర్ వర్ధంతి నుంచి అంబేద్కర్ జయంతి వరకు సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వర్గ ఐక్యతకు అడ్డుగా ఉన్న కులం, మతం, ప్రాంతీయత, లింగ వివక్ష వంటి అంశాలపై కార్మిక వర్గం జోక్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సమసమాజ నిర్మాణం కోసం వర్గపోరాటంతో పాటు సామాజిక సమస్యలపై కూడా పోరాటం అవసరమని పేర్కొన్నారు.విమల రణదివె, బీటీఆర్ ఇద్దరూ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, కార్మిక సంఘాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.మహిళలపై జరుగుతున్న దాడులు, వివక్ష, పని ప్రదేశాల్లో సమస్యలపై ఆమె నిరంతరం పోరాటం సాగించిందని కొనియాడారు. వర్కింగ్ ఉమెన్ కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.మంజునాథ్ మాట్లాడుతూ, విమల రణదివె, బీటీఆర్ ఇద్దరూ తమ జీవితాలను పూర్తిగా కార్మిక ఉద్యమానికి అంకితం




చేసిన ఆదర్శ దంపతులని అభివర్ణించారు.దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల నిర్మాణం, పోరాటాల ద్వారా నేటి కార్మికవర్గానికి మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.వి. రమ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి జైలు శిక్ష అనుభవించిన ధైర్యవంతురాలని అన్నారు. దేశంలోని విభిన్న ప్రాంతాల్లో భాషలు నేర్చుకొని కార్మిక సంఘాలను నిర్మించడం ఆమె ప్రత్యేకతగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లిఖార్జున్, వి.ఎస్. రావు, రాష్ట్ర కార్యదర్శులు కూరపాటి రమేష్, కాసు మాధవి, పుప్పాల శ్రీకాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, ఎ. సునీత, వి. సందీప్ పాల్గొన్నారు.

# కొమ్మల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు





**తెలుగు గళం న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లా కొమ్మల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు జీవన శ్రీ, పోరిక వనిత రవినాథ్, ధరణి, భూక్య సరిత విక్రమ్ సింగ్, భూక్య మౌనిక (మంగ) మురళి నాయక్, చైతన్య రాథోడ్, జరుపుల రాధిక బాలు నాయక్, నునావత్ మానస రవి నాయక్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.పూజా కార్యక్రమం అనంతరం లావుడియా పల్లవి రాజు నాయక్ మాట్లాడుతూ, ఈ పుణ్యక్షేత్రంలో నిర్వహించిన పూజా కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన దేవాలయ నిర్వాహకులు,పూజారులు, గ్రామ సర్పంచ్ బానోతు రఘువీర్, కు రేవంత్ తదితరులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ కుటుంబ సౌఖ్యం,ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.మొత్తం కార్యక్రమం భక్తి పరవశంలో సాగి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.

# ధర్మసాగర్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో దళారుల దందా

**- సొసైటీ అధికారులతో కుమ్మక్కు అనే ఆరోపణలు**




**ధర్మసాగర్, తెలుగు గళం ఏప్రిల్ 10**

హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో దళారుల అక్రమ దందా కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయాల్సిన కేంద్రం మధ్యవర్తుల ఆధీనంలోకి వెళ్లిందని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.వివరాల ప్రకారం, ఎలుకుర్తి, దేవునూర్, సాయిపేట, నారాయణగిరి గ్రామాల పరిధిలో దళారులు రైతుల వద్దకు వెళ్లి క్వింటాల్‌కు రూ.1800 నుంచి రూ.2200 వరకు తక్కువ ధరలకు మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. అనంతరం అదే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లి, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2400 ప్రకారం సొసైటీకి విక్రయిస్తూ భారీ లాభాలు పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారంలో కొనుగోలు కేంద్రంలోని సొసైటీ అధికారులు, ముఖ్యంగా సీఈఓతో దళారులు కుమ్మక్కై



పనిచేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులు నేరుగా కేంద్రానికి మొక్కజొన్న తీసుకొచ్చినప్పుడు తేమ శాతం, నాణ్యత వంటి కారణాలు చూపిస్తూ తిరస్కరించడం, అదే మొక్కజొన్నను దళారుల ద్వారా స్వీకరించడం అనుమానాలకు తావిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.దళారులు రైతుల బలహీన పరిస్థితిని దుర్వినియోగం చేసుకుంటూ క్వింటాల్‌కు రూ.200 నుంచి రూ.600 వరకు లాభాలు ఆర్జిస్తున్నారని సమాచారం.ఈ క్రమంలో రైతులు నష్టపోతుండగా, దళారులు మరియు కొందరు సొసైటీ అధికారులు లాభపడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొనుగోలు కేంద్రం ఉద్దేశం రైతులకు న్యాయం చేయడం అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో అది దళారుల ప్రయోజనాలకు వేదికగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పారదర్శకత లోపం, సరైన పర్యవేక్షణ లేకపోవడం ఈ దందాకు ప్రధాన కారణాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి, దళారులు మరియు సొసైటీ అధికారుల మధ్య జరుగుతున్న అనుమానాస్పద లావాదేవీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇండోర్ స్టేడియం పనులు వేగవంతం చేయాలి--కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి స్టేడియం నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని గుత్తేదారులకు స్పష్టం చేశారు.నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. పనుల పురోగతిలో జాప్యం కొనసాగితే గుత్తేదారునికి నోటీసులు జారీ చేసి, అవసరమైతే అతనిని తప్పించి కొత్త గుత్తేదారునికి పనులు అప్పగించాలని అధికారులకు సూచించారు.వానాకాలం ప్రారంభమయ్యేలోపు స్టేడియం పనులు పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు.అనంతరం కాటారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్‌ను అడిగి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు బస్సులు నిలిపే సౌకర్యం కల్పించాలని కోరగా,ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రఘు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ తనిఖీతో ఇండోర్ స్టేడియం పనులు వేగవంతం కావడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత దిశానిర్దేశం లభించిందని తెలిపారు.

# చలో భద్రాచలం"కు జోష్, 5 గ్రామాల విలీన డిమాండ్‌తో పోస్టర్ ఆవిష్కరణ

**దళిత రత్న" అవార్డు గ్రహీత రుక్మారావుకు ఘన సన్మానం**



**తెలుగు గళం ( ఉమ్మడి ఖమ్మం జిల్లాప్రతినిధి. ఏప్రిల్ 10)** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్‌లోని 5 గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలనే డిమాండ్‌తో, టీజీ జెఏసి ఆధ్వర్యంలో 13-04-2026న నిర్వహించనున్న "చలో భద్రాచలం" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి జి. జ్యోతి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భద్రాచలం పూర్వ వైభవం పునరుద్ధరణతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు "చలో భద్రాచలం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త





ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్రస్థాయి "దళిత రత్న" అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు.ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా బిసి అభివృద్ధి అధికారి శ్రీమతి జి. జ్యోతి ఆయనను సన్మానించారు. రుక్మరావు దళితరత్న అవార్డు పొందటం మనందరికీ గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, టౌన్ సభ్యుడు కె. పవన్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేసమ్మ, వెంగళరావు, ఎస్సీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెక్కిరాల, ఎం.డి. రహీమొద్దిన్, బీసీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ ఎం. చంద్రశేఖర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, కె. నరేందర్ రెడ్డి, ఆర్. నాగరాజు, క్లాస్-×ఒ కార్యదర్శి వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగులు రాకేష్, ఎం.డి. ఫాతిమా, ఆర్. రామదేవి, ఎం. విజయలక్ష్మి, టి. వెంకటేశ్వర్లు, ఎస్. రవి కిరణ్, రమ్య, డిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, బిసి వెల్ఫేర్ ఉద్యోగులు రాజిత, శారద, శ్రావంతి, ఎల్. వెంకటేశ్వర్లు, హరీష్, మైనారిటీ ఉద్యోగులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# కంబోడియాలో చిక్కుకున్న నా భర్తను భారత్‌కు తీసుకురండి.

**జగిత్యాల జిల్లా:** సోషల్ మీడియాలో విదేశీ ఉద్యోగ ప్రకటనకు ఆకర్షితుడై నెలకు రూ.70 వేలు సంపాదించి అప్పులు తీర్చవచ్చనే ఆశతో కంబోడియా వెళ్లిన ఓ యువకుడు అనూహ్యంగా అక్కడే చిక్కుకుపోయాడు. తిండికి, వసతికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న అతడు స్వదేశానికి వద్దామంటే చేతిలో చిల్లిగవ్వ లేదు. నిస్సహాయ స్థితిలో ఉన్న తన భర్తను భారత్‌కు తీసుకొచ్చేందుకు సాయం చేయాలని అతడి భార్య సీఎం ప్రవాసీ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించింది.

వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్న మెటుపల్లికి చెందిన దువ్వాక రాజేష్ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం కోసం కంబోడియా వెళ్లాడు. ఎన్నో ఆశలతో అక్కడికి వెళ్లిన అతడు సైబర్ నేరస్తుల ముఠా చేతిలో బందీ అయ్యాడు. ఎలాగోలా పాస్ పోర్ట్‌తో సహా వారి చెర నుంచి బయట పడిన రాజేష్ ప్రస్తుతం అక్కడ మూడు పూటలా తిండికి, వసతికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. తిరిగి స్వదేశానికి రావాలంటే రూ. 1.20 లక్షలు చెల్లించాలని రాజేష్‌కు కంబోడియాలోని భారత రాయబార కార్యాలయం సిబ్బంది స్పష్టం చేశారు. దాంతో తన భర్త రాజేష్‌ను సురక్షితంగా కంబోడియా నుంచి భారత్‌కు తీసుకురావాలని అతని భార్య ప్రవళిక రాణి ప్రాధేయపడుతోంది. శుక్రవారం . రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించింది. తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీం రెడ్డికి ప్రవళికా రాణి వినతిపత్రం ప్రతిని పంపించింది. ప్రవాసీ ప్రజావాణి వాలంటీర్ భార్గవి నద్దునూరి ఆమెకు మార్గదర్శనం చేశారు.కంబోడియాలో ఉద్యోగం కోసం వెళ్లిన దువ్వాక రమేష్ అక్కడ చిక్కుకుపోయిన విషయాన్ని అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఎప్రిల్ 4న 'మదద్' (భారత రాయబార కార్యాలయాల్లో దౌత్య సంబంధమైన ఫిర్యాదుల నమోదు, పర్యవేక్షణ వ్యవస్థ) పోర్టల్‌లో నమోదు చేసి భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కంబోడియాలోని భారత రాయబార కార్యాలయం దృష్టికి తీసుకెళ్లింది.

# కేటీపీపీ చెల్పూర్‌లో విద్యుత్ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి చెల్పూర్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేటీపీపీ (చెల్పూర్)లో విద్యుత్ ఆర్టిసన్, అన్-మ్యాన్డ్, పీస్ రేట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు బీజేపీ నేతలు సంఘీభావం తెలిపారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్ రెడ్డి నేడు సమ్మె ప్రదేశాన్ని సందర్శించి కార్మికులతో కలిసి కూర్చొని వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ, "దేశానికి వెలుగులు నింపే విద్యుత్ కార్మికుల జీవితాల్లో ప్రభుత్వం చీకట్లు నింపడం అన్యాయం. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని అన్నారు.కార్మికుల హక్కుల సాధనలో బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,అవసరమైతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.కార్మికులు తమ ప్రధాన డిమాండ్లుగా విద్యుత్ సంస్థల్లో అర్హత కలిగిన ప్రతి ఆర్టిసన్ ఉద్యోగిని కన్వర్షన్ చేయాలని,ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని,అన్-మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిసన్లుగా విలీనం చేయాలని,2016కు ముందు పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను గుర్తించాలని,జీవో నెం.11 ప్రకారం కనీస వేతనాలు మరియు 2026 పి ఆర్ సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్నా నిర్వహించడానికి కనీసం టెంట్ వేసుకోవడానికి కూడా అనుమతి ఇవ్వని పరిస్థితి ఉందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై కీర్తి రెడ్డి సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు. రేపటివరకు అనుమతి లభించకపోతే తామే టెంట్ ఏర్పాటు చేసి కార్మికులకు పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు, ప్రధాన కార్యదర్శి బనగాని రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి పటేల్, బూత్ అధ్యక్షులు జెడ్సన్, కంకణాల వంశీ, మొగిలి మనోహర్, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి కళ్యాణానికి ఘన ఏర్పాట్లు

**భక్తులు భారీగా పాల్గొనాలి--ఆలయ చైర్మన్ జిట్ట రామకృష్ణ పిలుపు**




**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం గడిపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వస్థ శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర బహుళ నవమి సందర్భంగా, ఏప్రిల్ 11,2026 శనివారం రోజున వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ జిట్ట రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 11 గంటల 42 నిమిషాలకు శ్రావణ నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నంలో, పుష్కరాంశ శుభ ముహూర్తంలో గోపాలుని కళ్యాణం వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు.ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం పొందాలని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.అలాగే ఈ సందర్భంగా నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వేణుగోపాల స్వామి సన్నిధిలో భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని విశ్వాసంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు తాడూరి నరేష్, సముద్రాల సురేష్ పాల్గొనగా, గ్రామ ప్రముఖులు గంగుల రాజు రెడ్డి, నాముల రమేష్, గోగుల అశోక్ రెడ్డి, మూస్కె రమేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# వేంసూరులో నేడు రెండు గంటలు విద్యుత్ నిలిపివేత"



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్10(తెలుగుగళం)న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలోని వేంసూరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల యర్రగుంటపాడు,చౌడవరం, వేంసూరు,మర్లపాడు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.ఉపకేంద్రంలో మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఏప్రిల్ 11న ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గొడ్డటి అంకారావు శుక్రవారం ఓ ప్రకటనలో మీడియాకు తెలిపారు.ఈ మేరకు గ్రామాల ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకుని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో జెడ్.ఎస్ జైపాల్, "దళిత రత్న" కోటపాటి.రుక్మారావుకు ఘన సన్మానం





**తెలుగు గళం( ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10)**టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎన్నికైన జెడ్.ఎస్. జైపాల్ మరియు రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు లను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఽ టీజీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, జైపాల్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో నిరంతరం పోరాడుతూ సంఘ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వం ఉద్యోగుల్లో ఐక్యత, నమ్మకాన్ని పెంపొందించింది అని ప్రశంసించారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు విద్యార్థుల సంక్షేమం, సామాజిక సేవలో విశేష కృషి చేసి, ముఖ్యంగా పేద మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్నారు. ఆయన సేవలు యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు.ఇలాంటి ప్రతిభావంతులైన నాయకులను సన్మానించడం ద్వారా సంఘం మరింత బలపడుతుందని, వారి సేవలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి విజయ్ కుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య, హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, టీఎన్జీవోస్ మహిళా విభాగం చైర్‌పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, కోణార్, శ్రీధర్ సింగ్, కోడి లింగయ్య, వెక్కిరాల శ్రీనివాస్, మల్లోజు వెంకన్న, పొట్టపెంజర రామయ్య, డి ఆర్ డి ఏ.లక్ష్మణరావు, కెవి.రమణ, రవికుమార్, తాళ్లూరు చంద్రశేఖర్, గుడిపూడి శ్రీనివాస్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, ఎర్ర రమేష్, బెజ్జంకి ప్రభాకర చారి, మెట్టు వీరన్న, దిలీప్ కుమార్, విజయ్, అజ్మత్ బెగ్, గఫూర్, లింగం సురేష్ పాల్గొని సన్మానితులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది.

# టేకుమట్ల పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ సంకీర్త్ వార్షిక తనిఖీ

**- పెండింగ్ కేసుల వేగవంత పరిష్కారం,ప్రజలకు స్నేహపూర్వక సేవలు అందించాలంటూ ఆదేశాలు**







**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి టేకుమట్ల**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,ఐపీఎస్ టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు.పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న విధులపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎస్పీ, స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది క్రమశిక్షణను పరిశీలించారు.అలాగే స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని,పెండింగ్ కేసుల స్థితిని విశ్లేషిస్తూ వాటి త్వరిత పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు."వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎస్పీ,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, వారి ఫిర్యాదులను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించే విధంగా సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.పోలీస్ సేవల నాణ్యతను మెరుగుపరచడం, ప్రజలతో సాన్నిహిత్యం పెంపొందించడం ద్వారా చట్టవ్యవస్థపై విశ్వాసం బలోపేతం అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ తనిఖీతో టేకుమట్ల పోలీస్ స్టేషన్ పనితీరులో మరింత మెరుగుదల సాధించేందుకు దిశానిర్దేశం లభించిందని అధికారులు తెలిపారు.

# వేసవిలో తాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు- -కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కాటారం**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్‌లో వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిషన్ భగీరథ,ఆర్‌డబ్ల్యూఎస్,విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితులను సమీక్షిస్తూ, ఎక్కడైనా నీటి కొరత ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా వేసవిలో నీటి అవసరాలు పెరుగుతాయని దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను ముందుగానే బలోపేతం చేయాలని తెలిపారు.ప్రతి గ్రామానికి నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పైప్‌లైన్ వాల్వులను తొలగించడం వల్ల దిగువ ప్రాంతాల ఇళ్లకు నీటి సరఫరా తగ్గిపోతుందని పేర్కొంటూ,అలాంటి సమస్యలను గుర్తించి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని చెప్పారు.అలాగే రహదారుల విస్తరణ,అభివృద్ధి పనుల సమయంలో మంచినీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పనులు నిర్వహించే సమయంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండాలని,ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.ప్రజలకు నిరంతరంగా శుద్ధమైన తాగునీరు అందించడంలో అన్ని శాఖలు సమర్థంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.నీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం కలిగితే వెంటనే స్పందించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.వేసవి నేపథ్యంలో చేపట్టిన ఈ సమీక్షా సమావేశం ద్వారా జిల్లాలో తాగునీటి సరఫరా మెరుగుపరచడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడినట్లు అధికారులు తెలిపారు.

# కాటారం డివిజన్‌లో భూ సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే--కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కాటారం**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్‌లో కొనసాగుతున్న అటవీ,రెవెన్యూ,బల్క్ భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ,అటవీ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో కలిసి మండల వారీగా భూ సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రతి మండలంలో ఉన్న రెవెన్యూ–అటవీ భూ వివాదాలు,బల్క్ భూ సమస్యలు,పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి,వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికపై సూచనలు ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ,భూ వివాదాల పరిష్కారానికి స్పష్టమైన మరియు అమలు చేయగల కార్యాచరణ ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా అటవీ మరియు రెవెన్యూ భూముల సరిహద్దుల విషయంలో స్పష్టత లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని,ఈ నేపథ్యంలో సంయుక్త సర్వే అత్యంత కీలకమని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి భూముల సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రతి కేసును పారదర్శకంగా పరిశీలించి న్యాయబద్ధంగా పరిష్కరించాలని ఆదేశించారు. అదనంగా,భూ సంబంధిత అంశాల్లో ఆలస్యం జరుగకుండా నిరంతర సమీక్షలు నిర్వహిస్తూ పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అటవీ శాఖ ఎఫ్డిఓ సంపత్, కాటారం డివిజన్‌కు చెందిన తహసీల్దార్లు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని తెలిపారు.

# పోటు రంగారావుపై అక్రమ కేసులు రద్దు చేయాలి"




**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్10(తెలుగుగళం) న్యూస్ :** సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ నమోదు చేసిన ఉపా చట్టం కేసును తక్షణమే రద్దు చేయాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది. సత్తుపల్లి మండలం సత్యంపేట గ్రామంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మండల కమిటీ ఈ మేరకు తీర్మానం చేసింది.
సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వాదుల గొంతుకను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదుదశాబ్దాలుగా పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా రాజ్యాంగబద్ధంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై కుట్రపూరితంగా కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం నేరంగా పరిగణించడం సరైంది కాదని తెలిపారు. ఉపా చట్టం కింద కేసు నమోదు చేసి ఈ నెల 22న విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేయడాన్ని ఖండించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా జరుగుతున్న ఈ చర్యలను నిలిపివేసి, పోటు రంగారావుపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అవుకు వెంకన్న, గంటా శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్, తాటి రాజు, కందిమల్ల నాగప్రసాద్, పాండు, వాసు, కృష్ణవేణి, అలివేలు, జాపాలి తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో శారీరక-మానసిక ఆరోగ్యం సాధ్యం--కలెక్టర్ రాహుల్ శర్మ

**- ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఇల్లందు క్లబ్‌లో ఘనంగా యోగా సెషన్,మెడికల్ క్యాంప్ నిర్వహణ**







**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు మరియు హోమియోపతి డే పురస్కరించుకుని ఈ ప్రత్యేక యోగా సెషన్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై యోగా సాధన ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం ప్రారంభంలో హోమియోపతి వైద్య విధాన పితామహుడు డా. క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యూయెల్ హానెమాన్) 271వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో వేగవంతమైన జీవన శైలి,పనిభారం కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని,అలాంటి పరిస్థితుల్లో యోగా సాధన ఎంతో ఉపయుక్తమని తెలిపారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మనసుకు ప్రశాంతతను ఇచ్చే సమగ్ర సాధనమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కొద్దిసేపు యోగాను ఆచరిస్తే శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక స్థిరత్వం కూడా సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని క్రమం తప్పకుండా సాధన చేయాలని సూచించారు. ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడంతో పాటు ఆయుష్ సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించడానికి ఇది కీలకంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందని తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ,ఆరోగ్య వారోత్సవాల నిర్వహణ ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, క్రమశిక్షణతో జీవనం సాగించాలని సూచించారు. యోగా సాధన ద్వారా ఒత్తిడి తగ్గి ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని చెప్పారు. ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యతను కూడా ఈ సందర్భంగా వివరించారు. యోగా సెషన్‌లో యోగా ఇన్‌స్ట్రక్టర్లు పలు ఆసనాలు,ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించి పాల్గొన్న వారికి ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థులు,యువత,మహిళలు,స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు. కార్యక్రమం అనంతరం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించి,ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఆయుష్ వైద్యులు వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై సలహాలు ఇచ్చి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ వైద్యురాలు డా. తనూజా రాణి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమ్మరయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, ఆయుష్ జిల్లా వైద్య బృందం, యోగా ఇన్‌స్ట్రక్టర్లు,నర్సింగ్ విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ కార్యక్రమం ద్వారా యోగా సాధన ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెరిగి, ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రోత్సాహం లభించిందని అధికారులు తెలిపారు.

# కల్లూరు బస్టాండులో సేవా స్ఫూర్తి -- 80వ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ"









**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 10(తెలుగుగళం)న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండల కేంద్రంలోని బస్టాండులో శుక్రవారం బొగ్గుల బస్విరెడ్డి 80వ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్విరెడ్డి కుమారులు కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.
వేసవి వేడిలో దాహం తీర్చే ఈ కార్యక్రమాన్ని ప్రయాణికులు అభినందించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో బృందం తరపున బస్విరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి,వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో: పల్లె వెలుగు బస్ మేనేజర్ కిన్నెర ఆనంద్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి"






**కామేపల్లి,ఏప్రిల్ 10(తెలుగు గళం) న్యూస్: ఖమ్మంజిల్లా కామేపల్లి** మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో గెలుపొందిన వార్డు సభ్యులకు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వార్డు మెంబర్లు శుక్రవారం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. పింజరమడుగు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బాదావత్ శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలకు చెందిన 59 శివారు గ్రామాల్లో గెలిచిన 116 మంది వార్డు సభ్యులు ఉన్నారు. వీరికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. వార్డు సభ్యులలో ఎక్కువ మంది వ్యవసాయ కూలీ కుటుంబాలకు చెందిన వారే కావడంతో రోజువారీగా మండల కేంద్రానికి రావడం కష్టమవుతోందన్నారు. శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనే వార్డు సభ్యులకు రోజుకు రూ.500 చొప్పున ప్రయాణ భత్యం ఇవ్వాలని, అలాగే ప్రతి నెల రూ.3 వేల గౌరవ వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి పనుల్లో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీడీఓ స్పందనవినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీడీవో సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో:మండలంలోని వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రుద్రాక్షపల్లి మహిళకు జాతీయ స్థాయిలో గౌరవం"




**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్10(తెలుగుగళం)న్యూస్:**
సత్తుపల్లి మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ వాసవి క్లబ్ బుగ్గపాడు కపుల్స్ ఆధ్వర్యంలో రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన పసుమర్తి వెంకటేశ్వరరావు కుటుంబంలో ఆనంద వాతావరణం నెలకొంది. వారి సతీమణి పసుమర్తి కనకమహాలక్ష్మి కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ దత్త పీఠంలో నిర్వహించిన భగవద్గీత పోటీలలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానికంగా ఆమెకు ప్రజలు,ఆర్యవైశ్యుల సంఘం సభ్యుల,వాసవీ క్లబ్ సభ్యుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక చింతనతో పాటు భగవద్గీతపై ప్రత్యేక ఆసక్తి కలిగిన పసుమర్తి కనకమహాలక్ష్మి, నిరంతర సాధనతో ఈ విజయాన్ని అందుకోవడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. పోటీల్లో జాతీయ స్థాయిలో పాల్గొన్న వివిధ ప్రాంతాల ప్రతిభావంతుల మధ్య ఆమె తన ప్రతిభను చాటుకుని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం ప్రశంసనీయం. ఈ సందర్భంగా వాసవి క్లబ్ బుగ్గపాడు సభ్యులు మాట్లాడుతూ, "ఇలాంటి విజయాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఆధ్యాత్మిక విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవడం ఎంతో గొప్ప విషయం" అని పేర్కొన్నారు. అలాగే వసుమతి కనకమహాలక్ష్మికి వాసవి మాత దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, స్నేహితులు, బంధువులు కూడా ఆమెను అభినందిస్తూ, ఈ విజయం రుద్రాక్షపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిందని తెలిపారు. భగవద్గీత వంటి పవిత్ర గ్రంథంపై ఆసక్తి పెంపొందించడం ద్వారా యువతలో నైతిక విలువలు బలపడతాయని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా, వసుమతి కనకమహాలక్ష్మి సాధించిన ఈ గోల్డ్ మెడల్ విజయంతో బుగ్గపాడు పరిసర ప్రాంతాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. అభినందనలు తెలిపిన వారిలో వాసవీ క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ నాయకులు పోలిశెట్టి శివకుమార్,వనమా నరేష్, శివనాథ ప్రభు, గోళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి -- సమానత్వానికి మార్గదర్శి



(తెలుగు గళం దినపత్రిక ప్రత్యేకం)
ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటారు. భారతదేశ సామాజిక చరిత్రలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, కుల వివక్ష నిర్మూలన కోసం అక్షర యుద్ధం చేసిన మహనీయుల్లో ఆయన స్థానం అపూర్వం.
1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన పూలే, సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి సమానత్వ సమాజాన్ని నిర్మించాలని జీవితాంతం కృషి చేశారు.

### విద్యే విముక్తి మార్గం

"విద్య లేకపోతే మతి పోతుంది... మతి లేకపోతే నీతి తప్పుతుంది..." అనే నమ్మకంతో పూలే విద్యను సమాజ మార్పుకు ప్రధాన సాధనంగా భావించారు. అప్పట్లో అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితమైన విద్యను అన్ని వర్గాల వారికి అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగారు. 1848లో పూణేలో అంటరాని వర్గాల పిల్లల కోసం తొలి పాఠశాలను స్థాపించడం ద్వారా ఆయన విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారు. మహిళా విద్యకు కూడా ఆయన అపారమైన సేవలందించారు. తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి, ఆమెను భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు.

### సత్యశోధక సమాజ్ -- సమానత్వ ఉద్యమం

1873 సెప్టెంబర్ 24న పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ సమాజంలో ఉన్న అన్యాయాలపై పోరాడిన గొప్ప ఉద్యమంగా నిలిచింది. శూద్రులు, అతిశూద్రులను బానిసత్వం నుండి విముక్తి చేయడం, మూఢనమ్మకాలను నిర్మూలించడం, పురోహిత ఆధిపత్యాన్ని తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ సంస్థ పనిచేసింది.

### విప్లవాత్మక సామాజిక సంస్కరణలు

పూలే ఆలోచనలు ఆచరణలో ప్రతిఫలించాయి. దళితులకు నీటి హక్కు కల్పిస్తూ తన ఇంటి నీటి ట్యాంకును అందరికీ తెరిచారు. వితంతువుల కోసం 'బాలహత్యా ప్రతిబంధక్ గృహం' స్థాపించి ఆశ్రయం కల్పించారు. రైతుల సమస్యలను ఎత్తిచూపుతూ బ్రిటిష్ పాలనలోని అన్యాయ పన్నులపై పోరాడారు.'గులాంగిరి' వంటి రచనల ద్వారా సామాజిక అసమానతలను తీవ్రంగా విమర్శించారు.

### మహాత్మా బిరుదు -- ప్రజల గౌరవం

1888లో బొంబాయిలో జరిగిన సభలో విఠల్‌రావు కృష్ణాజీ వందేకర్ పూలేకు 'మహాత్మా' బిరుదు ప్రదానం చేశారు. ఈ బిరుదు ఆయన సమాజ సేవకు ప్రతీకగా నిలిచింది.

### పూలే స్ఫూర్తి -- నేటి తరానికి మార్గదర్శనం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పూలేను తన గురువుగా భావించడం ఆయన ప్రభావాన్ని తెలియజేస్తుంది. పూలే వేసిన పునాదులే నేడు సమానత్వం, విద్యా హక్కుల రూపంలో మనకు లభిస్తున్నాయి.నేటి సమాజంలో ఇంకా కనిపిస్తున్న వివక్షలను నిర్మూలించాలంటే పూలే ఆలోచనలు మరింత అవసరం. కులం, మతం కంటే మానవత్వం గొప్పదని ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి పౌరుడి బాధ్యత."జ్ఞానం లేనిదే అంధకారం తొలగదు" అనే సత్యాన్ని సమాజానికి తెలియజేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయన జీవితం ఒక ఉద్యమం, ఒక సందేశం, ఒక స్ఫూర్తి. సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది.

# సోమగూడెం భూ వివాదం.. జేసీబీ లేక నిలిచిపోయిన కూల్చివేతలు..!



**కాసిపేట, ఏప్రిల్ 10 :** బెల్లంపల్లి మండలం సోమగూడెంలో నెలకొన్న భూ వివాదంలో కోర్టు తీర్పు మేరకు శుక్రవారం నిర్మాణాల కూల్చివేతలు, భూ స్వాధీన కోసం పోలీసులు, అధికారులు వచ్చినా జేసీబీలు లేకపోవడంతో ఏమీ చేయలేకపోయారు. సర్వే నెంబర్ 3పై అక్రమ నిర్మాణాల తొలగింపు, భూమి స్వాధీనానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారులు భారీ పోలీస్ బందోబస్తుతో రాగా.. పోలీసు, రెవెన్యూ సిబ్బందిని గృహాల యజమానులు, స్థానికులు అడ్డుకున్నారు. భూ హక్కుదారుకు రూ. కోటి పరిహారం ఇచ్చేందుకు ఇరువర్గాల నాయకుల మధ్యవర్తిత్వంతో ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో గురువారం కోర్టు అధికారులను పిలిచి బుధవారం జరిగిన కూల్చివేతల అంశంపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు.సోమగూడెంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు పోలీసు బందోబస్తుతో సిద్ధంగా ఉండాలని కోర్టు ఆదేశించగా శుక్రవారం అధికారులు పోలీసులతో కలిసి వచ్చినా జేసీబీ లేక ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు. దాంతో మళ్ళీ ఇరు వర్గాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. సర్వే నంబర్ 3పైదిప్రభుత్వ లావణి పట్టా భూమి కాగా క్రయ విక్రయాలు చేసుకునేందుకు అవకాశం లేదని, ఇది ఎలా సెటిల్మెంట్ చేసుకుంటారని వాదన ఉంది. కేవలం కేసు వాపస్ తీసుకోవడం తప్ప అధికారికంగా సెటిల్మెంట్ చేసుకునే అవకాశం లేదని తెలుస్తుంది. కానీ తర్వాత మళ్ళీ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ ప్రాంతం లావన్ పట్టా కాగా స్థానిక నాయకులతో పాటు పలువురు ఎటువంటి సరైన పత్రాలు లేకుండా విక్రయించారు. తక్కువ ధరకు వస్తుందని ఆశ చూపడంతో తెలియక కొనుకున్నవాళ్లు ఇల్లు కట్టుకున్నారు. ఈ భూమికి తాము హక్కుదారులమని రాం కిష్టయ్య కుటుంబం కోర్టుకు వెళ్లింది. కోర్టు కిష్టయ్య కుటుంబం భూమిగా తేల్చడంతో ఇక ఆ భూమి స్వాధీనం చేసుకొని వారికి ఇచ్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇటీవల స్థానికులు అడ్డుకోగా మళ్ళీ శుక్రవారం చర్యల కోసం అధికారులు రాగా జేసీబీ అందుబాటులో లేకపోవడంతో బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో తదుపరి ఏం జరుగుతుంది?అనేది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# అమెరికా సామ్రాజ్యవాదానికి ఘోరమైన ఓటమి

- బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో
- ట్రంప్ దురహంకారానికి సరైన గుణపాఠం జరిగింది
- అంతర్జాతీయ రాజకీయాలలో ప్రాముఖ్యతను కోల్పోయిన భారత్
- సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.












**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 11, ఖమ్మం జిల్లా :** సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చాలాయించడానికి, ప్రపంచ వనరులను దోపిడీ చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేశాయని, సామ్రాజ్యవాదరంకారంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తామని, రాతి యుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారానికి తగిన గుణపాఠం చైనా సాంకేతిక సహకారంతో ఇరాన్ చెప్పిందని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి ప్లీనం మాచర్ల భారతి అధ్యక్షతన జరిగింది. ఈ ప్లినంకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇరాన్ పాలకవర్గం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉన్నా, తమకు అనుకూలంగా ఇరాన్ పాలన చేయకపోయినా, అక్కడి మత ప్రేరిత పాలనా పద్ధతులు నచ్చకపోయినా, ఇరాన్ ప్రభుత్వాన్ని ఉంచాలా, దించాలా అన్నది అక్కడి పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలని, ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదని అన్నారు. ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే నాశనం చేస్తామంటూ ఆనాటి హిట్లర్ లాగా ట్రంపు హెచ్చరికతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని తెలిపారు. చైనా సాంకేతిక సహకారంతో బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో ప్రపంచ పోలీస్, అత్యంత

ఆర్థిక శక్తి కలిగిన అమెరికాను ఎదిరించి ఇరాన్ నిలిచిందని అన్నారు. వియత్నాం యుద్ధం అనుభవాలను ట్రంపు తెలుసుకోవాలని, కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను అమెరికా రంగంలోకి దించిందని గుర్తు చేశారు. 20 ఏళ్లపాటు వియత్నాంలో అమెరికా యుద్ధం చేసిందని, చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదని అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. రాజకీయ సంకల్ప బలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందని నాడు వియత్నాం చరిత్ర, నేను ఇరాన్ యుద్ధం నిరూపించిందని అన్నారు. ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించిందని. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయం అన్నారు. చైనా, రష్యా అండతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదంపై ఇరాన్ విజయం సాధిస్తే, అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ తాన ప్రాముఖ్యతను కొల్పోయిందని విమర్శించారు. అమెరికా చెప్పింది చేసే దుర్మార్గపు అలవాటు ఉన్న మోడీ పాలనలో భారత దేశం తన స్థాయి దిగజారిందని, పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నడిపిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు,బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, మడుపల్లి గోపాల్ రావు
జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రేపాక రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై విస్తృత శిక్షణ

- సేంద్రియ సాగుతో స్థిరమైన వ్యవసాయం సాధ్యం--వ్యవసాయ అధికారులు
- సేంద్రియ సాగుతో దీర్ఘకాల ప్రయోజనాలు--షార్ప్ స్వచ్ఛంద సంస్థ జిల్లా నోడల్ అధికారి మణికుమార్





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక గ్రామంలోని రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు)పై విస్తృత అవగాహన,ప్రయోగిక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ప్రభుత్వం చేపట్టిన ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణలో రైతులు,కృషి సఖులు,గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు,షార్ప్ స్వచ్ఛంద సంస్థ జిల్లా నోడల్ అధికారి మణికుమార్,సీఆర్‌పీలు స్వప్న, కళ్యాణి పాల్గొని రైతులకు సేంద్రియ సాగు విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.కార్యక్రమం ప్రారంభంలోనే రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ప్రస్తుత కాలంలో రసాయన ఎరువులు,పురుగుమందుల అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను స్పష్టంగా వివరించారు.అధికారులు మాట్లాడుతూ,రసాయనాల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడం,భూసారం క్షీణించడం,పంటల నాణ్యత దెబ్బతినడం మాత్రమే కాకుండా రైతుల ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావాలు పడుతున్నాయని తెలిపారు.అలాగే వినియోగదారుల ఆరోగ్యానికి కూడా ప్రమాదం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సహజ వనరులను కాపాడుకుంటూ,ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయడం సాధ్యమవుతుందని చెప్పారు.శిక్షణలో భాగంగా జీవామృతం,నీమాస్త్రం,అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను ప్రత్యక్షంగా చూపిస్తూ రైతులకు వివరణ ఇచ్చారు.ఈ ద్రావణాలు పంటలను పురుగుల నుండి రక్షించడంలో సహాయపడటమే కాకుండా నేలలోని సూక్ష్మజీవుల పెరుగుదలకు తోడ్పడతాయని తెలిపారు.దీంతో నేల ఆరోగ్యం మెరుగుపడి,పంట దిగుబడులు స్థిరంగా పెరుగుతాయని వివరించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందవచ్చని,రైతులు రసాయనాలపై ఆధారపడకుండా స్వయం సమృద్ధిగా వ్యవసాయం చేయగలరని అధికారులు సూచించారు.ఈ విధానం ద్వారా వ్యవసాయ ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు.కృషి సఖులకు ప్రత్యేక సూచనలు ఇస్తూ, గ్రామ స్థాయిలో రైతులకు నిరంతర మార్గదర్శనం అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు.రైతులు పరస్పరం అనుభవాలు పంచుకుంటూ, విజయవంతమైన పద్ధతులను ఇతరులకు తెలియజేయడం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ఎన్ఎంఎన్ఎఫ్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కిట్లలో కరపత్రం,టోపీ,నోట్‌ప్యాడ్,పెన్,గు ర్తింపు కార్డు, క్యాలెండర్, జ్యూట్ బ్యాగ్ వంటి అవసరమైన సామగ్రి ఉన్నాయి.ఈ కిట్లు రైతులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పట్ల చైతన్యం గణనీయంగా పెరిగిందని,భవిష్యత్తులో సేంద్రియ సాగును మరింత విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.కార్యక్రమం విజయవంతంగా సాగడంతో పాల్గొన్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, తాము కూడా ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

సినిమాల్లో ఎంతో మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్ గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు. దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు.వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రం ఒకటి రెండు మాత్రమే.. హిందీలోనూ ట్రై చేసింది కానీ .. అక్కడా లాభం లేకుండా పోయింది.వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రం ఒకటి రెండు మాత్రమే.. హిందీలోనూ ట్రై చేసింది కానీ .. అక్కడా లాభం లేకుండా పోయింది.అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ



## తెలుగులో క్రేజీ బ్యూటీ..

ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు.అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు.ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది.ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది.ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది.ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది.ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది.ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది.

## వదినపై రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేసిన హన్సిక.



సినీ నటి హన్సిక మోత్వానీ కుటుంబంలో తలెత్తిన అంతర్గత విభేదాలు ఇప్పుడు మరోసారి కోర్టు మెట్లెక్కాయి. తనపై, తన కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తూ, తమ ప్రతిష్టను భంగపరుస్తున్నారనే కారణంతో హన్సిక తన వదిన నాన్సీ జేమ్స్‌పై రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ భార్య నాన్సీ జేమ్స్ గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా హన్సిక కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తన అత్తగారి ఇంట్లో గృహహింసకు గురయ్యానని, మానసిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు నెట్టింట వైరల్ కావడంతో హన్సిక ఇమేజ్‌పై ప్రభావం పడింది.హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ భార్య నాన్సీ జేమ్స్ గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా హన్సిక కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తన అత్తగారి ఇంట్లో గృహహింసకు గురయ్యానని, మానసిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు నెట్టింట వైరల్ కావడంతో హన్సిక ఇమేజ్‌పై ప్రభావం పడింది.ఈ ఆరోపణలను హన్సిక వర్గం తీవ్రంగా ఖండించింది. కేవలం డబ్బు వసూలు చేయాలనే దురుద్దేశంతోనే నాన్సీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని హన్సిక కోర్టును ఆశ్రయించారు. తమ సెలబ్రిటీ హోదాను అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు.ఈ ఆరోపణలను హన్సిక వర్గం తీవ్రంగా ఖండించింది. కేవలం డబ్బు వసూలు చేయాలనే దురుద్దేశంతోనే నాన్సీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని హన్సిక కోర్టును ఆశ్రయించారు. తమ సెలబ్రిటీ హోదాను అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు తన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది. సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు త సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు తన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది.అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు.˜న తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది.అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యాయపోరాటం కొనసాగుతోంది. కోర్టు తుది తీర్పు ఏమిటి? నాన్సీ జేమ్స్ దీనిపై ఎలా స్పందిస్తారు? అనేది వేచి చూడాలి. అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యాయపోరాటం కొనసాగుతోంది. కోర్టు తుది తీర్పు ఏమిటి? నాన్సీ జేమ్స్ దీనిపై ఎలా స్పందిస్తారు? అనేది వేచి చూడాలి.




## రామ్ గోపాల్ వర్మకు ఏమైంది. షాకింగ్ లుక్‌లో సంచలన దర్శకుడు

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన సినిమాలతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఆర్జీవీ తన సినిమాలతో యూత్ ను తెగ ఆకట్టుకున్నాడు. ఆర్జీవీ సినిమాలు వస్తున్నాయంటే చాలు ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతారు. ఒకప్పుడు ఆర్జీవీ సినిమాలకు ఇండస్ట్రీని ఊపేశాయి. కానీ ఇప్పుడు ఆయన ట్రాక్ మార్చి సినిమాలు చేస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ బయోపిక్ కథలను తెరకెక్కించి ప్రేక్షకులను మెప్పించారు. అలాగే కొన్ని బోల్డ్ సినిమాలను కూడా తెరకెక్కించిఆకట్టుకుంటున్నారు. శివ సినిమాతో ఇండస్ట్రీని షేక్ చేసిన ఆర్జీవీ.. మళ్లీ అలాంటి సినిమా చేసి మెప్పించాలని ఆర్జీవీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తాజాగా ఆర్జీవీ 63వ పడిలోకి అడుగుపెట్టారు.జోడీ సెట్.. పెద్ది సినిమాలో చరణ్‌తో స్పెషల్ సాంగ్ చేసేది ఈ అమ్మడేనటఏప్రిల్ 7న ఆర్జీవీ 63వ పుట్టిన రోజు జరుపుకున్నారు. ఇదిలా ఉంటే ఆర్జీవీ తాజా లుక్ అభిమానులకు షాక్ ఇస్తుంది. అప్పుడు ఫుల్ ఎనర్జీతో , స్టైలిష్ లుక్ లో కనిపించే ఆర్జీవీ.. తాజాగా షాకింగ్ లుక్ లో కనిపించారు. ఫిట్ గా ఉండే రామ్ గోపాల్ వర్మ.. బక్క చిక్కిపోయి కనిపించారు. దాంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఆర్జీవీ ఏదైనా డైట్ ఫాలో అవుతున్నారా.? లేక ఏదైనా హెల్త్ ఇష్యూస్ ఉన్నాయా.? అని అభిమానులు చర్చించుకుంటున్నారు.రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ లుక్ కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా ఏప్రిల్ 7న ఆర్జీవీ పుట్టిన రోజున పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆయనకు బర్త్ డే విషెస్ తెలిపారు. మరో వైపు ఆర్జీవీ కూడా తన పుట్టిన రోజు సందర్భంగా ఎక్స్ లో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేశారు. ఈ రోజు నేను నా చావుకు మరో ఏడాది దగ్గరయ్యానంటూ పోస్ట్ చేశారు. అందువల్ల మీకు సంతోషం కలిగించే మరే ఇతర కారణాల కోసమైతే తప్ప.. ఈ రోజును వేడుకలా జరుపుకోవద్దు! ధన్యవాదాలు.. అంటూ రామ్ గోపాల్ వర్మ రాసుకొచ్చారు.



## డెకాయిట్ సినిమా రివ్యూ.

అణగారిన వర్గానికి చెందిన యువకుడు హరి దాస్ అలియాస్ రోమియో (అడివి శేష్).. అగ్ర వర్ణానికి చెందిన సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్) గాఢంగా ప్రేమించుకుంటారు. ఒకరికొకరు ప్రాణంగా బతుకుతున్న క్రమంలో, అనుకోని పరిస్థితుల్లో ఓ హత్య కేసులో హరి జైలు పాలవుతాడు. ఆశ్చర్యకరంగా హరినే ఆ నేరం చేశాడని నమ్మించి అతనికి శిక్ష పడేలా చేస్తుంది సరస్వతి. ప్రాణంగా ప్రేమించిన అతన్ని ఆమె ఎందుకు జైలుకు పంపింది..? తనను మోసం చేసిన సరస్వతిపై హరి ఎలా పగ తీర్చుకున్నాడు..? అసలు సరస్వతి గతం ఏంటి..? చివరికి వీళ్ళ జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయి..? అన్నదే ఈ చిత్ర కథ..కథనం:అడివి శేష్ సినిమా అంటే రొటీన్ గా ఉండదనే నమ్మకం ఉంది. డెకాయిట్ విషయంలో ఇదే జరిగింది. శేష్ గత సినిమాలతో పోలిస్తే ఇది వీక్ సినిమా కానీ నిరాశ పరచదు. కథ పరంగా రొటీన్ ఇది.. కానీ స్క్రీన్ ప్లే కాస్త కొత్తగా ఉంది. ముఖ్యంగా మొదటి అరగంట చాలా నచ్చింది. ఎమోషన్స్ తో కూడిన ఒక బలమైన పాయింట్ ను దర్శకుడు షానియల్ డియో ఎంచుకున్నాడు. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్, హీరోయిన్ కోణంలో వచ్చే సన్నివేశాలను తెరపై బాగా ప్రెజెంట్ చేశాడు. అయితే కథనంలో వచ్చే ట్విస్టులు ఆశించిన స్థాయిలో థ్రిల్ చేయవు.ఆర్ట్ ఫిల్మ్ తరహాలో సాగడం వల్ల రెగ్యులర్ మాస్ ప్రేక్షకులకు ఈ సినిమా ఏ మేరకు కనెక్ట్ అవుతుందనేది చూడాలి.శేష్ గత సినిమాల్లో మేజర్ ప్లస్ స్క్రీన్ ప్లే.. కానీ డెకాయిట్ లో ఆ పేస్ మిస్ అయింది. క్లైమాక్స్ ఏదో ట్రై చేశారు కానీ పాతికేళ్ల నాటి శ్రీకాంత్ సినిమా గుర్తుకొస్తుంది. అడివి శేష్ ఫస్ట్ టైమ్ కమర్షియల్ హీరోగా ట్రై చేశాడు.. కానీ వీటికంటే డిఫరెంట్ సినిమాలే ఈయనకు బాగా సూట్ అవుతాయి. సెకండ్ హాఫ్ లో గ్రాఫ్ కాస్త పడిపోయినప్పటికీ, అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు స్లో అయినా.. క్లైమాక్స్ లోని ఎమోషనల్ సీన్స్ తో కథనాన్ని ముగించిన తీరు మెప్పిస్తుంది. లాజిక్స్ పక్కనపెడితే మేకింగ్ అండ్ టేకింగ్ పరంగా దర్శకుడు సక్సెస్ అయ్యాడు. కాకపోతే ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్ లాంటి స్టార్ కాస్ట్ ఉన్నా కూడా పెద్దగా వాడుకోలేదు.నటీనటులు:అడివి శేష్ తన మార్క్ నటనతో ఈ సినిమాను భుజాన వేసుకున్నాడు. రెండు విభిన్నమైన గెటప్స్ లో అదరగొట్టాడు. యాక్షన్ సీన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ తో తన పాత్రకు ప్రాణం పోశాడు. మృణాల్ ఠాకూర్ హోమ్లీ లుక్ లో అందంగా కనిపించడమే కాకుండా, తన నటనతో ఎమోషన్స్ ను అద్భుతంగా పలికించింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ తెరపై చాలా నేచురల్ గా పండింది. బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ నటన చాలా రియలిస్టిక్ గా ఉండి సర్ ప్రైజ్ చేస్తుంది. విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ తన అనుభవాన్ని రంగరించిమెప్పించగా, సునీల్ తదితరులు తమ పాత్రల పరిధి మేర నటించి ఆకట్టుకున్నారు.టెక్నికల్ టీం:భీమ్స్ సిసిరోలియో సంగీతం సినిమాకు మరో ప్లస్ పాయింట్. ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్ లో ఆయన ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమా స్థాయిని పెంచింది. సాంకేతికంగా సినిమా చాలా రిచ్ గా ఉంది. దనుష్ భాస్కర్ అందించిన సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన బలం. ప్రతి ఫ్రేమ్ చాలా కలర్ ఫుల్ గా, కథలోని మూడ్ కి తగ్గట్టుగా సాగింది. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటింగ్ పర్వాలేదు. సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ ల నిర్మాణ విలువలలో ఎక్కడా రాజీ పడలేదు, ప్రొడక్షన్ వాల్యూస్ చాలా బాగున్నాయి.


Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.